ప్రజాశక్తి

ఆదివారం 21 మే 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పోర్టుకు 'మెగా' సన్నాహాలు

❁పోర్టు నిర్మాణ ప్రాంతం వరకు మెటల్ రోడ్డు ❁మొదటి రోజే 116 డంపర్ రాళ్లతో బ్రేక్‌వాటర్ పనులు ❁అవసరమైన భారీ యంత్రాల తరలింపు ❁కార్యాలయాలు, లేబర్ క్యాంపుల నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం (బందరు) పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు కాంట్రాక్టు సంస్థ మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెట్ (ఎంఇఐఎల్) సన్నాహాలు చేస్తోంది. నాలుగు బెర్త్‌ల పోర్టు నిర్మాణంలో కీలకమైన బ్రేక్ వాటర్‌కు అవసరమైన రాళ్లను 116 డంపర్ల (భారీ టిప్పర్ వాహనాలు)తో ఎన్‌టిఆర్ జిల్లా దొనబండలోని క్వారీల నుంచి ఓడరేవు నిర్మాణ ప్రాంతానికి తరలిస్తోంది. ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించిన వెంటనే బెర్త్‌ల నిర్మాణ ప్రాంతంలో ఈ రాళ్లను యంత్రాలతో అమర్చనున్నారు. నిర్మాణ సమయంలో సముద్రంలో వచ్చే ఆటుపోట్లు, అలలను తట్టుకునేందుకు, పక్కకు మళ్లించేందుకు, నిర్మాణం పూర్తయిన తర్వాత బెర్త్‌ల ప్రాంతంలో మట్టి పూడిక పడకుండా ఈ బ్రేక్ వాటర్ వాల్స్ అడ్డుగా నిలుస్తాయి.

పోర్టు నిర్మాణ ప్రాంతానికి భారీ యంత్రాలు

మొదటి దశలో బందరు పోర్టు నాలుగు బెర్త్‌లను 1730 ఎకరాల్లో రూ.5,835 కోట్లతో నిర్మించాలి. మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ రూ.3,670.67 కోట్లకు కోట్ చేసింది. దీనికిగాను మెటీరియల్ తరలింపునకు వీలుగా బందరు బీచ్ రోడ్డు నుంచి పోర్టు నిర్మాణ ప్రాంతం వరకు మూడు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్‌ను నిర్మించారు. నిర్మాణానికి అవసరమైన భారీ యంత్రాలు, మెటీరియల్‌ను పోర్టు ప్రాంతానికి తరలించారు. సిపి 60 ఎంక్యూ సామర్థ్యంగల బ్యాచింగ్ ప్లాంట్ (కాంక్రీట్ మిక్సింగ్ యూనిట్), ఐరన్ షీట్ రోలింగ్, రాడ్ బెండింగ్ యంత్రాలు, పైల్స్

రోడ్డు నిర్మాణ దృశ్యం

సిబ్బంది ఉండేందుకు ఏర్పాటు చేసిన షెడ్లు; శంకుస్థాపనకు ఏర్పాటు చేస్తున్న పైలాన్ (కింద)

తవ్వడానికి అవసరమైన రిగ్‌లు, ఎక్సలేటర్లు తదితరాలను పోర్టు నిర్మాణ ప్రాంతానికి తరలించారు. నిర్మాణానికి అవసరమైన ఐరన్, కంకర, సిమెంట్ తదితర మెటీరియల్‌ను తరలిస్తున్నారు. వాహనాల్లో వచ్చే వీటి పరిమాణాన్ని తెలుసుకునేందుకు వీలుగా సైట్లో వే బ్రిడ్జ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంపిడిసిఎల్), ఆంధ్రప్రదేశ్ మెరైన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎండిసిఎల్), మెగా ఇంజినీరింగ్ సంస్థల ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందికి అవసరమైన ఐదు షెడ్లను నిర్మిస్తున్నారు. 100 మంది స్కిల్ లేబర్, 300 మంది నాన్ స్కిల్ లేబర్‌కు నిర్మాణ ప్రాంతంలో లేబర్ క్యాంప్‌లు, భోజనశాలలు (డైనింగ్ హాలు) ఏర్పాటు చేశారు.

ముమ్మరంగా ఏర్పాట్లు

ఈనెల 22న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బందరు పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాట్లలో జిల్లా యంత్రాంగం తలమునకలైంది. దీనిలో భాగంగా పోర్టు నిర్మాణ ప్రాంతంలో పనులు ప్రారంభానికి, ముఖ్యమంత్రి హెలీకాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు వీలుగా ఇప్పటికే హెలీప్యాడ్‌ను నిర్మించారు. అక్కడ సముద్రునికి హారతి ఇచ్చేందుకు ఉడెన్ స్టేజ్‌ను (చెక్క వేదిక) ఏర్పాటు చేశారు. పనులు ప్రారంభసూచికగా ముఖ్యమంత్రి ఆవిష్కరించేందుకు ప్రత్యేకంగా పైలాన్‌ను నిర్మిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

సిఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

రేపు బందరు పోర్టు పనులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి బందరు పోర్టు అభివద్ధి పనులు ప్రారంభించేందుకు రానున్న దష్ట్యా ఈ కార్యక్రమ ఏర్పాట్లపై ముందస్తు భద్రతా సమన్వయం (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్) సమావేశం శనివారం కలెక్టరేట్ స్పందన మీటింగ్

(మిగతా 6లో)

శ్రద్ధాంజలి

అజాత శత్రువు, ఉద్యమ నాయకులు, నిబద్ధత గల నాయకులు,
యు.టి.ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ అక్కినేని కృష్ణ సుందర రావు గారికి జోహార్లు

యుటిఎఫ్ గన్నవరం మండల శాఖ

గొట్టం వెంకట రవిబాబు
అధ్యక్షులు

రాజబాబు గుర్రం
ప్రధాన కార్యదర్శి



శ్రద్ధాంజలి

అజాత శత్రువు, ఉద్యమ నాయకులు,
స్నేహశీలి, అందరివాడు,
నిబద్ధత గల నాయకులు,
యు.టి.ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ అక్కినేని కృష్ణ సుందర రావు
గారికి జోహార్లు

శ్రీ అక్కినేని కృష్ణసుందరరావు గారు

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
యన్.టి.ఆర్ జిల్లా శాఖ

యుటిఎఫ్ యన్.టి.ఆర్ జిల్లా ఆఫీస్ బేరర్స్

ఎస్.పి.మనోహర్ కుమార్ — యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి
కుక్కడపు శ్రీనివాసరావు — అధ్యక్షుడు
అలవాల సుందరయ్య — ప్రధాన కార్యదర్శి
మచ్చా శ్రీనివాస్ — గౌరవ అధ్యక్షులు
మహేశ్వర వెంకటేశ్వరరావు — కోశాధికారి
ఎం.కృష్ణయ్య — ఉపాధ్యక్షులు
డి.అపర్ణ — ఉపాధ్యక్షురాలు

కార్యదర్శులు:: పులి శ్రీనివాస రావు, కె.గంగరాజు, బి.సి.హెచ్.సూర్యనారాయణ డీ.హరి ప్రసాద్, బి.రెడ్ స్టార్, యం.రత్నకమల్ బాబు, ఎం.శ్రీనివాస రావు, పి.భవాని

26న రాజధానిలో ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రనజాశక్తి - విజయవాడ : రాష్ట్ర రాజధాని అమరావతిలో సొంతగృహాన్ని మంజూరు చేయడం ద్వారా ముఖ్యమంత్రి పేదలకు గౌరవాన్ని కల్పించడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఈనెల 26వ తేదిన పేదలకు ముఖ్యమంత్రి పట్టాల పంపిణీ చేయనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. రాజధాని ప్రాంతమైన అమరావతిలో ఆర్5జోన్ నందు పేదలకు మంజూరైనా స్థలాలకు ఈనెల 26వ పట్టాల పంపిణీ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు శనివారం ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులతో నగరంలోని ఆయన కార్యాలయం నందు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని ప్రాంతం నడిబోడ్డున పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాసహోపేతమైన నిర్ణయం తీసుకుని పేదలకు గౌవరాన్ని కల్పించారన్నారు. ఈనెల 26వ తేదిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదగా పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాజధాని ప్రాంతమైన వెంకట పాలెం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లబ్దిదారులకు పట్టాల పంపిణీ చేస్తారని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక దాదాపు పూర్తయిందన్నారు. విజయవాడ నగర పరిధిలో 24,600 మంది లబ్దిదారులకు గతంలో ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామని హామి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరిలో 19,240 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మరో 5,380 మంది లబ్దిదారుల వివరాలను సేకరించవలసి ఉందన్నారు. వీరిలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 2,100 మంది, సెంటల్ నియోజకవర్గంలో 1500 మంది తూర్పు నియోజకవర్గంలో 1600 మంది లబ్దిదారుల వివరాలను పరిశీలించాల్సి ఉందన్నారు. అధికారులు లబ్దిదారులకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలను సేకరింస్తున్నారని, ఈనెల 21వ తేదీకి ఎంపికను పూర్తి చేసి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పట్టణ పరిధిలోని లబ్దిదారులకు సంబంధించి 168 ఏకరాల భూమిని కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

(మిగతా 6లో)

నాలుగు నెలల బాలుడు కిడ్నాప్

- కేసును చేధించిన ఇబ్రహీంపట్నం పోలీసులు
- పోలీసులను అభినందించిన డిసిపి అజిత వేజేండ్ల

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో నాలుగు నెలల పసిబిడ్డ కిడ్నాప్ స్థానికంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగడంతో కిడ్నాప్ అయిన పసిబిడ్డను తల్లిదండ్రులకు అప్పగించి నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను డిసిపి అజిత వేజెండ్ల పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. విజయవాడ హనుమాన్‌పేటలో పుట్‌పాత్‌పై నివసిస్తున్న భార్యాభర్తలు ముద్దాని రాముడు, కోటమ్మలతో చిత్తు కాగితాలు ఏరుకునే కిడ్నాప్ గ్యాంగ్ సభ్యురాలు పరిచయం పెంచుకుని, వారికి రేష న్‌కార్డు ఇళ్ళస్థలం ఇప్పిస్తామని నమ్మబలికింది. వీటి కోసం తనతో కలిసి రావాలని కోరింది. ఆమెను విజయవాడ నుండి కొండపల్లి ఖిల్లా రోడ్డు వరకు తీసుకువెళ్ళి అక్కడ నుండి మాయమాటలు చెప్పి తల్లి నుండి బిడ్డను వేరుచేసి పరారయింది. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కోటమ్మ పరిసర ప్రాంతాల్లో వెతికింది. ఆచూకీ లభించకపోవడంతో సాయంత్రం ఆమె భర్తతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించింది. కిడ్నాప్ బృందం సభ్యులు కోటమ్మ దగ్గర ఉన్న బ్యాంకు పాస్ ఆధార్‌కార్డు పసిబిడ్డ జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు బిడ్డను తీసుకొని బైక్‌పై వెళ్ళిపోయారు. ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డు నుండి విజయవాడకు ఆటోలో వెళ్ళి అక్కడి నుండి మరో వ్యక్తి సాయంతో ఓ కారులో వైజాగ్‌కు వెళ్ళారు. ముందస్తు పథకం ప్రకారం వీరు మరి కొంతమందితో చేతులు కలిపి 4 నెలల చిన్నారిని రూ.2 లక్షలకు విక్రయించి వాటాలు పంచుకున్నారు. ద్విచక్ర వాహనం నంబరు ను తెలుసుకున్న పోలీసులు ఆరా తీసి సాంకేతిక పరిజ్ఞానంతో రాబడిన సమాచారంతో నాలుగు బృం దాలుగా ఏర్పడి నిందితులు ఆరుగురు కెల్లా భార్గవి, నక్కెట్ల రామకృష్ణ, కర్రి అంజలిదేవి, బొంగు ప్రశాంతి, పసిబిడ్డను కొనుగోలు చేసినఏలూరు రామశేఖర్ విజయలక్ష్మీలను వైజాగ్‌లో వేర్వేరు ప్రదేశాల్లో అదుపులోకి తీసుకొని బిడ్డను తల్లిదండ్రులకు అప్పగించారు. పశ్చిమ జోన్ ఎసిపి డాక్టర్ కె హనుమంతరావు నేతృత్వంలో ఇబ్రహీంపట్నం సిఐ పి శ్రీను ఎసైలు పాపారావు జి విజయల క్ష్మీలను డిసిపి అజిత వేజేండ్ల అభినందించారు.

నందిగామలో ముగిసిన 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి -నందిగామ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిందని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం రాత్రి తన కార్యాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన ఫార్మెట్లను (ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను) ప్రత్యేక వాహనంలో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ మంగళగిరి కార్యాలయానికి తెదేపా నేతలతో కలిసి జెండా ఊపి పంపారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన గ్రామాల్లో మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 53వ డివిజన్ కొత్తపేటలో గల కాటుపల్లివారి వీధి అభివద్ధి పనులక శనివారం పశ్చిమ నియోజ కవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం తరుపున ప్రత్యేక నిధులు రూ. 20 లక్షల వ్యయంతో రోడ్డును నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీ, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డ్ మెంబర్ గురుమహంత్ మహేష్, కొరగంజి దుర్గాంబ, కొరగంజి భాను తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో నందిగామ పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు శనివారం ప్రారంభించారు. అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసీపీ జనార్ధన్ నాయుడు, నందిగామ ఎఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్,నందిగామ సీఐ సతీష్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, ఎస్ఐ పండుదొర , కౌన్సిల్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ..

సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో శనివారం రాత్రి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సుందరయ్య చిత్రపటానికి ఐద్వా మండల కార్యదర్శి దంతాల రాజేశ్వరి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందరయ్య సిపిఎం పార్టీలు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బాలలు వేసిన కోలాటం పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు బాలి బోయిన నాగమణి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శ ప్రియుడని రైతు సంఘం నాయకులు కర్నాటి సూర్య ప్రకాష్ రావు అన్నారు. మండలంలోని కన్నవేడు గ్రామంలో శుక్రవారం రాత్రి అంగన్వాడి సెంటర్ వద్ద కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పోలమాలవేసి నివాళులు అర్పించారు. సంఘ పొంగు అశోక్ కుమార్, రాయల సుదర్శనం, కరిసే రత్నబాబు, తేలూరి వెంకటరత్నం, మాదాసు రమేష్, మొగిలి కష్ణ కరిసే వీరబాబు, కర్నాటి వాసు, ముండ్లపాటి సుధీర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు మండలంలోని సురవరం గ్రామంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుందరయ్య జీవిత విశేషాలను సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, మర్సకట్ల ప్రభాకరరావు వివరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి రాచబంటి నరసింహా రావు, కోమటి రామయ్య, రామిశెట్టి వేణు, నరేద్ర, సూరయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక మండల పరిషత్ పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్కపుడి గాంధీ అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను పాల్గొని పలు అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలో త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, స్థలాలు మంజూరై ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఉంటే నోటీసులు అందించి అర్హులైన మరొక లబ్ధిదారునికి ఆ స్థలాలను కేటాయిం చాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో అధికారులు దృష్టి పెట్టి తక్షణం పరిష్కారం చూపాలని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి,జడ్పిటిసి వూట్ల నాగమణి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రామారావు పాల్గొన్నారు.

అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పెనుగంచిప్రోలు మూడవ సచివాలయం నుంచి సేవా వజ్రా అవార్డు తీసుకున్న కొమ్మినేని సందీప్, షేక్ సలీమా మరియు సేవరత్న అవార్డులు పొందిన శ్రీలత,నాగుల్ మీరా,నాగేశ్వరరావు రాజు, నరసింహా రావులను శాసనసభ్యులు ఉదయభాను పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఘనంగా సత్కరించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్,ఎంపీపీ మార్కపూర్ గాంధీ, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జడ్పిటిసి వూట్ల నాగమణి, కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై వైసిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-మైలవరం : పేద వర్గాల ప్రజలకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మైలవరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్,బాబు జగజీవన్‌రావు విగ్రహాల వద్దకు చేరుకొని చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ రహదారిపై బైఠాయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధర్ రావు,సర్పంచి మంజు భార్గవి,వైస్ ఎంపీపీ రహీం, జడ్పిటిసి తిరుపతిరావు,ఎన్ డి పి బ్రదర్స్, తోట తిరుపతరావు, సక్కుర్తి గంగులు, చిట్టిబాబు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారించాలి : సిపిఎం

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బోయి సత్యబాబు

ప్రజాశక్తి - భవానీపురం : వైయస్సార్ కాలనీలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంచినీటి ఇబ్బందులు, యు.జి.డి. మురుగునీటి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరుతూ స్థానికులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సచివాలయం, మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ అసలే వేసవి తీవ్రతలో మంచినీటి సరఫరా సక్రమంగా లేనందువలన బయట నుంచి నీళ్ల కొనుక్కొని ఇబ్బందులు పడుతున్నామని స్థానికలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మంచినీరు పొల్యూషన్ అవుతుందని, కాలనీ వాటర్ ట్యాంక్ ప్రతి నెల క్లీనింగ్ చేయకపోవడం వలన నీరు బురదమయం అవుతుందని, వీటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివద్ధి కమిటీ నాయకులు రవి, స్వామి, పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెట్టెం రఘురాంకు కేకు తినిపిస్తున్న టిడిపి నాయకులు

నెట్టెం రఘురాం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మాజీ మంత్రి, విజయవాడ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టం రఘురాం జన్మదిన వేడుకలు పట్టణంలోని రఘురాం స్వగహంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శాలువలు పూలబుకాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీరామ్ రాజగోపాల్, ఆయన సోదరులు శ్రీరామ్ ధనంజయ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకష్ణాలు కేక్ అండ్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ వారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి కేశవరావు, మాజీ ఎంపీటీసీ చెరుకుమల్లి రామ కోటేశ్వరరావు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, చెరుకుమల్లి శివరాంప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాంకి జన్మదిన శుభాకాంక్షలు పశ్చిమ నియోజకవర్గం టీం టీడీపీ నాయకులు తెలియచేసారు. జగ్గయ్యపేటలోని రఘురాం స్వగహంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మైనారిటీ నాయకులు ఎంఎస్.బేగ్, జిల్లా కార్యాలయం కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, జిల్లా మీడియా కోర్డినేటర్ యేదుపాటి రామయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ధనేకుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం చలివేంద్రంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని 30వ రోజు శనివారం నిర్వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి భారత జగన్ సాకారంతో చల్లటి మజ్జిగను 3000 మందికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు యాపిల్ శీను, అల్లి రవి చంద్, సంఘ ప్రతినిధులు మూసిని రాజ్యలక్ష్మి, ముసిని శివ, గుడ్ల శిరీష, కర్నాటి రాజేశ్వరి, వనం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో మైలవరం విద్యార్థినికి 700వ ర్యాంకు

ప్రజాశక్తి- మైలవరం : పాలీసెట్ ఫలితాల్లో మండలం లోని కీర్తి రాయిని గూడెం గ్రామానికి చెందిన చనమోలు మేఘనా శ్రీ 700 వర్యాంకు సాధించింది. మేఘన శ్రీ మైలవరం లోని శ్రీ సాయి కష్ణ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందింది. అత్యుత్తమ ర్యాంకు సాధించిన మేఘన శ్రీని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మేడా.మధుసూదన్ రావు, షేక్ మీరావలి, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, అభినందించారు.

ఆర్ఆర్ఆర్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక 4వ డివిజన్ శానిటరీ కార్యాలయంలో ఆర్ఆర్ఆర్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ...స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆర్ఆర్ఆర్ కార్యక్రమాన్ని డివిజన్ ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. రెడ్యూస్, రీసైకిల్, రీ యూజ్ ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనిస్పెక్టర్ రాయల్ ,సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వల్లో తూడు తొలగింపు ఎప్పుడో?

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండలంలోని గ్రామాలకు ప్రధానమైన సాగునీటి కాలువగా ఉన్న 11 నెంబరు కాలువ గుర్రపు డెక్కతో పూడుకుపోయి అధ్వాన్నంగా తయారయ్యింది. కాల్వలో నీరు పారుదలకు అవకాశం లేకుండా గుర్రపు డెక్క అల్లుకుపోయి మట్టితో పూడుకుపోయింది. మండలంలోని కొక్కిలిగడ్డ శివారు బండి కొల్లంక వద్ద ప్రారంభమయ్యే 11వ నంబరు కాలువ మోపిదేవి, రావి వారి పాలెం, వెంకటాపురం, టేకుపల్లి, పెదకళ్ళేపల్లి, అయోధ్య వరకు సాగునీటి అవసరాలకు ఉపయోగపడుతోంది. ఈ కాలువ కింద దాదాపు 7000 ఎకరాలు ఆయ కట్టు పైగా ఉండగా ఒక పెదకళ్ళేపల్లి గ్రామంలోనే 4600 ఎకరాలు కాలువ కింద సాగవుతోంది. కాలువకు చివరి భూములుగా ఉన్న పెదకళ్ళేపల్లి రెవెన్యూ పరిధిలోని 4600 ఎకరాలు ప్రతి సంవత్సరం అంతంతమాత్రంగానే సాగునీరు అందుతోంది. ప్రస్తుతం కాలువ గుర్రపు డెక్కతో నిండి పూడుకు పోవడంతో ఈ ఏడాది సాగు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు మెండుగా కాస్తూ ఉండటంతో ఈ సమయంలోనే కాలువకు పూడిక తీత పనులు చేపట్టాలంటూ ఆయకట్టు రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే కాలువలకు సాగునీరు విడుదల చేయడానికి ముందుగానే పూడిక తీత పనులు చేపట్టాలంటూ ఆయకట్టు రైతులు అధికారులను కోరుతున్నారు. కాలువకు పూడికతీత పనులు, మరమ్మతులు చేపట్టని పక్షంలో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారడంతో పాటు 4600 ఎకరాలు బీడుగా వదిలేయాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికి గత కొద్ది సంవత్సరాలుగా ఏ విధమైన మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలువ పూడిపోయిందని రైతులు ఆయిల్ ఇంజన్ ద్వారానే వచ్చిన నీటిని తోడుకుంటూ వ్యవసాయం చేశామంటున్నారు. ఈ ఏడాది పూడిక తీయని పక్షంలో వ్యవసాయం వదిలి వేయడమే శరణ్యమంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవి మండలంలోని ప్రధానమైన సాగునీటి కాలువైన 11 నెంబర్ కాలువకు వెంటనే మరమ్మతులు చేపట్టేలా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలంటూ రైతులు అరజా సాంబశివరావు, అరజా వేణుగోపాల్, అరజా రామాంజనేయులు, అరాజా నరసింహారావు, రావి రత్నగిరి, రమణ, అరజా రాంప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

గుర్రపుడెక్కను పరిశీలిస్తున్న రైతులు(ఫైల్)

ప్రజల దాహార్తిని తీర్చండి : బొడ్డు

ప్రజాశక్తి-పెడన

మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజల దాహార్తిని తీర్చాలని పెడన మున్సిపల్ పాలక పక్షాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను బీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కోరారు. తన కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెడన పట్టణంలో 35 వేల జనాభా ఉన్నారనీ, త్రాగునీరు అందక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి మనిషికి రోజుకు 135 లీటర్ల నీరు ఇవ్వాల్సిన అవసరం వుండగా, రోజు విడిచి రోజు 30 లీటర్ల కూడా అందించలేని స్థితిలో పురపాలక సంఘం వుందని విమర్శించారు. రాబోయే 50 సంవత్సరాల తాగునీటి అవసరాల దృష్ట్యా అప్పటి టిడిపికి చెందిన చైర్మన్ పద్మజ కుమారి ప్రాజెక్ట్ కోసం ప్రయత్నిస్తే ఇప్పటికీ కార్యరూపం దాల్చడం జరిగిందన్నారు. గతేడాది జులైలో ఫేజ్ 2 పనులు ప్రారంభిస్తే నేటికి అరకొర పనులు చేసిన కాంట్రాక్టర్ పత్తా లేకుండా వున్నా ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

2న అరుణాచలంనకు ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-గన్నవరం

అరుణాచలం గిరి ప్రదక్షిణకు ఆర్టీసి బస్సు జూన్ రెండోతేదీన రాత్రి 19 గంటలకు గన్నవరంలో బయలుదేరి 3న ఉదయం శ్రీకాళహస్తి చేసుకుంటుందని డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. మధ్యాహ్నం కాణిపాకం విఘ్నేశ్వరస్వామి దర్శనం చేసుకుని గుడిలో భోజనాలు చేసి సాయంత్రం శ్రీపురం గోల్డెన్ టెంపుల్ చేరుకుని దర్శనం చేసుకొని అదే రోజు రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 4న పౌర్ణమి రోజు ఉదయం గిరి ప్రదక్షిణ, దర్శనం చేసుకుని అదే రోజు సాయంత్రం 5-6 గంటల మధ్య బయలుదేరి 5న ఉదయం 8 గంటలకు గన్నవరం చేరుకుంటుందన్నారు. టికెట్ రూ.2700 ఉంటుందని తెలిపారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

చిన్ననాటి నుంచి విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకుని ఆరోగ్య వంతులైన పౌరులుగా ఎదగాలని ఉపాధ్యాయురాలు మాధవి కోరారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం పలు ఇండోర్ క్రీడలు జరిగాయి. ఇంగ్లీషు వ్యాకరణంపై అవగాహన కల్పించి సెల్ఫోన్ వాడకం వల్ల అనర్థాలు తెలిపారు. గ్రంథాలయ అధికారిణి బి.రమణి సందేశం ఇచ్చారు.

పాదచారులకు కూలింగ్ వాటర్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని గన్నవరం పట్టణంలో పాదచారులకు కూలింగ్ వాటర్ అందించేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సౌజన్యంతో పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్లను శనివారం సర్పంచ్ నిడమర్తి సౌజన్య ప్రారంభించారు. మొదటి రోజున మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎలిజిబెత్ రాణి, ఎంపీటీసీ సభ్యులు బాబి, పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి సత్యంబాబు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా యానాదులు జీవనం విధానంలో మార్పు రాకపోవడం బాధాకరమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజి ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం మచిలీపట్నం ముస్తాఖాన్ పేట యానాదులు కాలనీలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు వరదా వెంకట కృష్ణాసుబ్బారావు కుటుంబ సభ్యులు తరుపున 200 మంది యానాది కుటుంబాలకు స్వీట్లు, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ లంకిశెట్టి బాలాజీ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వరదా వెంకట కృష్ణ సుబ్బారావు కుటుంబ సభ్యులు గడ్డం రాజు,మాదిరెడ్డి బాబా, మాదిరెడ్డి శ్రీనివాస్, అద్వకేట్లు కమ్మిలి విజయకుమార్, జొన్నలగడ్డ వెంకట నాగరాజు ఎల్. ఐ. సి. తరుపున చలువాది కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రముఖ సినీ హీరో నందమూరి తారకరామారావు(జూనియర్ ఎన్టీఆర్) పుట్టినరోజు వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం జరిగాయి. మచిలీపట్నం రూరల్ : చిన్న వయసులో పరిణతి కల్గిన అద్భుతమైన నటనతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న గొప్ప నటుడు జూనియర్ ఎన్ టి ఆర్ అని మచిలీపట్నం మండలం పోలాటితిప్ప గ్రామ సర్పంచి, మచిలీపట్నం జూనియర్ ఎన్టీఆర్ ప్రెసిడెంట్ మోకా రాజు పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ముదిరాజు కోన గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మాజీ సర్పంచులు కోమటి వెంకటేశ్వరరావు,గంజాల శ్రీరాములు,మోకా మహేష్,కోమటి బాలకష్ణ,కోమటి రామాంజనేయులు,చిరివెళ్ళ శివనాగరాజు, గంజాల ముదిరాజు, గంజాల సాయి,పెరుమాళ్ళ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** సినీ నటుడు, నందమూరి తారక రామారావు మనుమడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు శనివారం స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని కుమారులు అఖిల్ వంశీ..అనిల్ వంశీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేతలు వాసిరెడ్డి రాకేష్, వేమూల హరికృష్ణ, వాసిరెడ్డి ఫణీంద్ర, అభిమానులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:**ఉయ్యూరు పట్టణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు జంపాన రవి, జంపాన శివయ్య ఆధ్వర్యంలో స్థానిక శాంతి థియేటర్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, 16వ వార్డు కౌన్సిలర్ జంపాన పూర్ణిమ పాల్గొని కేక్ కట్చేశారు. 400 లీటర్ల మజ్జిగ పంపిణీచేశారు. ప్రధాన సెంటర్లో జరిగిన మరో కార్యక్రమంలో కేక్ కట్చేసి స్వీట్లు పంచారు. **తోట్లవల్లూరు :** మండలంలోని గరికపర్రులో తెలుగుదేశం పార్టీ యువత ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్, ఎంపీటీసీ నల్లా వెంకటా అప్పారావు, గూడపాటి గిరిబాబు, హనుమంతరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్లో

తోట్లవల్లూరులో

వైసిపి పాలనపై ప్రజల్లో అసంతృప్తి : కొనకళ్ల

కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు ముఖ్యమంత్రి జగన్ పరిపాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గత ఐదు నెలలుగా జిల్లాలో చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా ముగిసిందన్నారు. నియోజకవర్గాల వారీగా నాయకత్వం నిర్వహించిన పర్యటనల్లో రాష్ట్రప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు బోడే ప్రసాద్, పామర్రు నియోజవర్గ ఇన్ఛార్జి వర్ల కుమార్రాజా, మచిలీపట్నం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా),పంచపర్వాల కాశీ విశ్వనాథం, మారకని పరబ్రహ్మం, గోపు సత్యనారాయణ ,లంకే శేషగిరి, ఇలియాస్ పాషా, కుంచె నాని,బత్తిన దాసు,శౌంతి శివరామకృష్ణ, పీవీ ఫణి కుమార్, బొడ్డు నాగరాజు, సూరుమల్లా, రవీంద్ర, లంకిశెట్టి నీరజ తదితరులు పాల్గొన్నారు. గర్వించదగిన నేత టంగుటూరి ప్రకాశం పంతులు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, బందరు మాజీ పార్లమెంటు సభ్యుడు, కొనకళ్ళ నారాయణరావు కొనియాడారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని పురస్కరించుకుని శనివారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **అవనిగడ్డ :** స్థానిక గాంధీ క్షేత్రంలో టిడిపి ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, బచ్చు రఘునాథ్, యలవర్తి చిన్న, మెగావత్తు గోపి, కొండవీటి పాండురంగారావు, బచ్చు రాఘవయ్య, మెరుగు సోమిరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి - గుడివాడ

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ డాక్టర్ కుమారి అనిగాని వెంకటరమణ ఆదేశించారు. శనివారం గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో ఇళ్ల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పరిస్థితిపై ఆమె సమీక్షించారు. పంచాయతీ కార్యదర్శి పి.జనార్ధనరావు, హౌసింగ్ ఇన్ఛార్జి ఎఇ డి.పృథ్వీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి.జయ శంకర్, బుక్ కీపర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-పెడన

విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగ అర్హత సాధించాలని ప్రముఖ న్యాయవాది, లయన్ లంకిశెట్టి బాలాజీ కోరారు. పెడన పట్టణ విజయానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం విజయవాడ సమీప కొండపల్లికి చెందిన మూడు ఫార్మా కంపెనీలు ప్రాంగణ ఎంపికల సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సెల్టిబ్రిటీ లైఫ్ సైన్సెస్ హెచ్ ఆర్ వెంకట్రామయ్య ,ఆర్చి ల్యాబ్ హెచ్ ఆర్ నరసింహారావు, ఇన్నమ్ ల్యాబ్ హెచ్ ఆర్ మురళీకృష్ణ సందేశాలు ఇచ్చారు. ఎపిఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ వంగబాబు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోర్సుల గురించి వివరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ.నాగమల్లేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.మధుసూదనరావు, డైరెక్టర్లు కె.జ్యోతిరాజు,వి.విద్యాధర్ మాట్లాడారు.

ప్రభుత్వమే గృహాలను నిర్మించాలి

యానాదుల వినతి

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామానికి చెందిన యానాదులు తమకు వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్లను రాష్ట్రప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న ఎస్టీలు (యానాదులు)లకు ప్రభుత్వం గుర్తించి అర్హత ఉన్న 15 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించింది. ఇల్లు నిర్మించుకోవటానికి తగిన ఆర్థిక స్తోమత లేకపోవడంతో లబ్ధిదారులు ముందుకు రావటం లేదు. ఈ విషయమై సంబంధిత పై అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయ ఏవో, ఆ గ్రామ సచివాలయాల లేఅవుట్ల ప్రత్యేక అధికారి ఎన్వి రమణ రావు శనివారం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి వెలుగు సిసి లూర్దు మేరీ పాల్గొని ఆ 15 మందిలో ఇద్దరుకు మాత్రమే గ్రామ సమాఖ్య గ్రూపులో నుండి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన 13 మంది ఇల్లు కట్టుకోవాలని ఆసక్తి ఉన్నప్పటికీ వారి స్థితి లేనందున నిర్మించుకోలేకపోతున్నామని ప్రత్యేక అధికారికి వివరించారు. తాము ఇళ్లను నిర్మించుకునేందుకు ఆర్థిక పరిస్థితి లేదనీ, ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని యానాదులు కోరారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయగలిగితే ఇల్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మతో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- భవానీపురం స్టేషన్లో టిడిపి నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం శివాల యం సెంటర్లో ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం స్థానిక 42వ డివిజన్ వైఎస్ఆర్‌సిపి కార్పొరేటర్ పగిడిపాటి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పగిడిపాటి సుబ్బారెడ్డి, ఉడుముల శంకర్ రెడ్డి, శివ, నరేంద్ర తదితరులు చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మ కింద పడేసి కాలుతో తన్నుతు అసభ్యపదాలు వాడినందునా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టిడిపి అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, దూది బ్రహ్మయ్య, స్థానిక తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు నెలకుర్తి వెంకటరావు, విజయవాడ పార్లమెంట్ మహిళా కార్యదర్శి అందే మేరీ తదితరుల శనివారం భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ సలాంకు ఫిర్యాదు ఇచ్చారు. చంద్రబాబు దిష్టి బొమ్మ తయారు చేయటమే గాక అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐ సలాంకు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఎంఎస్ భేగ్, సారేపల్లి రాధాకృష్ణ వివరించారు.

46వ డివిజన్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 46వ డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా అభివృద్ధిచేస్తామని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక 46వ డివిజన్‌లో శనివారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు విస్తతంగా పర్యటించి డివిజన్‌లో జరుగుతున్న అభివద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న త్రిబుల్ ఆర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ సుమారు రూ. 10 కోట్ల అభివద్ధి పనులు చేస్తున్నామన్నారు. కెఎల్ రావు పార్క్‌ను అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. రోడ్లు అభివద్ధి చేస్తున్నామన్నారు. డివిజన్‌లో నూతన వాటర్ ట్యాంకు నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నరేంద్ర, వెన్నం రజినీ కుమార్, దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, దేవత్ మురళి నాయక్, అదిల్, మజ్జి శ్రీను, ట్రాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, గ్రైండర్లు అందజేత

ప్రజాశక్తి-మైలవరం : కాపు సారా రూపుమాపే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 53 మందికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించామనీ అసిస్టెంట్ సూపర్నెంట్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెంట్ కార్యాలయంలో రెడ్డిగూడెం మండలంలోని కొన్ని గ్రామాలకు సంబంధించిన వారికి కాపుసారా రూపుమాపే పరివర్తన కార్యక్రమంలో భాగంగా పలువురికి కుట్టుమిషన్లు, గ్రైండర్లు, హెూటల్లో నడుపుకునే అవసరమైన సామాగ్రిని దాతలు సహకారంతో శనివారం ఎస్ఈబి అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం సబ్ డివిజన్ పరిధిలో 42 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించామన్నారు. సారా కాసి మానేసిన వాళ్ళకి జీవనోపాధి కొరకు అవసరమైన సామాగ్రిని అందజేయడంతో పాటు, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నేరాల నుండి బయటకు రావాలని అలా వచ్చిన వారికి ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెంట్ (ట్రైని)జీవన్ కుమార్, మైలవరం సిఐ గిరిజ సత్యకుమారి, తిరువూరు సిఐ బి గురవయ్య, మైలవరం ఎస్సై శివప్రసాద్, రెడ్డిగూడెం జడ్పిటిసి పాలంకి విజయభాస్కర్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రీసైక్లింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ : పాత వస్తువుల రీ సైక్లింగ్‌పై ప్రత్యేక ధృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం బస్టాప్ వద్ద వీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ - రీయూజ్ - రీసైకిల్) సెంటర్ ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగం నానాటికి పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో.. పాత వస్తువుల రీసైక్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవసరం తీరిపోయిన, నిరుపయోగంగా పడిఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ వేస్ట్, పాత పుస్తకాలు, వస్త్రాల సేకరణకు ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ల ఏర్పాటు చేయడం ద్వారా పరిసరాలను కలుషితం కాకుండా కాపాడుకోవచ్చున్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్, జోనల్ కమిషనర్ సజనా, ఏఎంఓహెచ్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, శానిటరీ ఇనిస్పెక్టర్ మూర్తి, పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ కేంద్రం ప్రారంభం : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 15 వ డివిజన్ 71 సచివాలయం ప్రాంగణంలో ఆర్.ఆర్.ఆర్ (రెడ్యూస్ - రీ యూజ్ - రీ సైకిల్) కేంద్రాన్ని డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ శనివారం ప్రారంభించారు. యస్. యస్. డి సోమరాజు శానిటరీ ఇన్స్పెక్టర్ పి వి సత్యనారాయణ సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రెడ్యూస్- రీ సైకిల్-రియూజ్ (ఆర్ ఆర్ అర్) కేంద్రమును శనివారం స్థానిక 6వ సచివాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. మే, 17 నుండి జూన్ 5 వరకు ఈ ఆర్.ఆర్.ఆర్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, వైఎస్ఆర్సిపి నాయకులు కాశీకిషోర్, తన్నీరు నాగేంద్ర, చిరంజీవి, నరసింహారెడ్డి, నంబూరు రవి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొండపల్లి పురపాలక సంఘంలో రెడ్యూస్ రిసైకిల్ రియూజ్ (ఆర్.ఆర్.ఆర్) సెంటర్ ప్రజలకు అందు బాటులో ఉంచినట్లు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవాడలో

ఇబ్రహీంపట్నంలో..

కొండపల్లి పురపాలక సంఘం పరిధిలో జూన్5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కొండపల్లి పురపాలక సంఘం పరిధిలోని కొండపల్లి మరియు ఇబ్రహీంపట్నం కార్యాలయాలలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇంటర్ ర్యాంకర్ రోహితకు సన్మానం

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవల విడుదలైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణానికి చెందిన భీమా రోహిత 1000కి మార్కులకు గాను 987 మార్కులు పొం దిన సందర్భంగా ఆమెను శనివారం ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం.రాంప్రదీప్ అభినందించి, ఘనంగా సన్మానించారు. రోహిత స్థానిక శ్రీనిధి జూనియర్ కళాశాలలో ఎంపిసి గ్రూపు అభ్యసించింది. విద్యార్థి నికి డివిజన్ స్థాయిలో మంచి మార్కు లు రావడం పట్ల ఆమె తల్లిదండ్రులు నాగార్జున, లక్ష్మీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - గంపలగూడెం : పేదల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. శనివారం మూడవరోజు గంపలగూడెం సచివాలయం - 1 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి పూర్తయిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో కేవలం సచివాలయం-1 పరిధిలో 14 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రజల వివిధ సంక్షేమ పథకాలు, బిడ్డల చదువులు, సిమెంట్ రోడ్లు, మంచినీటి సౌకర్యం, తదితర అంశాలపైనే మూడేళ్లలో ఖర్చు చేసినట్లు తెలిపారు. నీటి ఎద్దడి పరిస్థితి గమనించిన ప్రస్తుత పరిస్థితుల్లో 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సంపూర్తిగా మంచినీరు అందించేందుకు వినియోగించాలని నాయకులతో చెప్పారు. కార్యక్ర మంలో ఎంపీపీ శ్రీలక్ష్మి , జడ్పిటిసి కోట శామ్యూల్, ఎంపీటీసీలు కొత్త గుండ్ల లావణ్య, పెద్దగమల్ల రజిని, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రక్త సంబంధ వ్యాధులకు అత్యాధునిక చికిత్సలు

- హిమోఫిలియా సొసైటీ విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నేడు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, రక్త సంబంధ వ్యాధులకు చికిత్స అందించడంలో ఎన్నో వైద్య సేవలు ఉన్నాయని రక్త మార్పిడి సేవల ఇన్‌ఛార్జి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ అన్నారు. హీమోఫీలియా సొసైటీ విజయవాడ ఛాప్టర్ , నేషనల్ హెల్త్ మిషన్, హిమోగ్లోబినోపతీష్ సంస్థ సంయుక్తంగా నగరంలోని హెూటల్ ఫార్చ్యున్ మురళి హెూటల్ నందు ' హిమోగ్లోబినోపతీష్, హిమోఫిలియాపై శిక్షణా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని బోధనా ఆసుపత్రుల నుండి జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ వైద్యులు, హిమోగ్లోబినోపతీస్ అండ్ టెస్టింగ్ సెంటర్ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ కిషోర్ రక్త మార్పిడి సేవలపై సవివరంగా తెలియచేశారు. అలాగే వైద్యులు ముందస్తుగా రోగ నిర్ధారణ, చికిత్స చొక్క ప్రస్తుత పోకడపలై అవగాహన కల్పించారు. రక్త సంబంధ వ్యాధులకు ఎటువంటి చికిత్సా విధానాలను అనుసరించాలి.. రక్త మార్పిడి ఏవిధంగా సురక్షితంగా చేయాలనే దానిపై తెలియచేశారు. రోగులకు ఆధునాతన చికిత్స థెరపీపై అవగాహణ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి హీమోఫీలియా సొసైటీ విజయవాడ ఆప్టర్ డాక్టర్ ఎంబిఎస్వి ప్రసాద్, పలువురు ఛాప్టర్ సభ్యులు పాల్గొన్నారు.

స్కిజోఫ్రినియా మానసిక వ్యాధిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : "స్కిజోఫ్రినియా అనేది మానసిక వ్యాధి అని, ఈ మానసిక వ్యాధి వచ్చిన వ్యక్తి మాటల్లో, చేతల్లో, ఆలోచనల్లో విలక్షణంగా మారతాడని, రకరకాల భ్రమలు, భ్రాంతులు కలుగుతాయని, స్కిజోఫ్రినియా గురించి అవగాహన ఉండి మొదటి దశలోనే గుర్తించినట్లయితే ఆ వ్యక్తి జీవితం పాడవకుండా కాపాడవచ్చు" అని ప్రముఖ సైకియాట్రిస్ట్ డా॥ఎస్.టి.హర్షిణి పేర్కొన్నారు. బెంజిసిర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్‌లో డా॥సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "స్కిజోఫ్రినియా" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ స్కిజోఫ్రినియా వచ్చిన వ్యక్తి, తనని ఎవరో చూడడానికి వెనుక వస్తున్నారనో లేదా ఇతర లోకాల నుంచి తన ఆలోచనలని కంట్రోలు చేస్తున్నారనో చెబుతుంటారన్నారు. ఇలా విలక్షణంగా మాట్లాడటంతో ఆ వ్యక్తికి గాలి సోకిందనో, భూతం ఆవహించిందనో భావించి భూత వైద్యుడి దగ్గరకి తీసుకువెళ్ళడమో లేదా గాలి వదలడానికి మంత్రించిన తాయొత్తులు, యంత్రాలు కట్టించడమో అతి సాధారణమైన విషయం అన్నారు. గాలి సోకడం, దెయ్యం పట్టడం, భూతం ఆవహించడం అనేది ఒట్టిదన్నారు. స్కిజోఫ్రినియా మొదటి దశలో పనిలో నేర్పరితనం తగ్గిపోతుందని, ఆలోచనల్లో స్పష్టత లోపిస్తుందని, అనుక్షణం ఏదో ప్రమాదం ముంచుకొస్తుందని భావిస్తారని, వ్యక్తిగత పరిశుభ్రత మీద శ్రద్ధ చూపరని, ఒంటరిగా ఉంటూ తమలో తాము మాట్లాడుకుంటూ ఉంటారని, ఎదుటివాళ్లని ఎక్కువుగా అనుమానిస్తూ ఉంటారని, వాళ్ళు తమకు హాని చేస్తున్నారని భయపడుతూ ఉంటారని అన్నారు. స్కిజోఫ్రినియా జన్యుపరమైన దోషాల వల్ల లేదా వంశపారంపర్యంగా సంక్రమించడం ఉంటుందన్నారు. స్కిజోఫ్రినియాని మందులు ద్వారా, న్యూరో మాడ్యులేషన్ ద్వారా, కాగ్నెటివ్ థెరపీ ద్వారా చికిత్స చేయడం ఉంటుందన్నారు. డాక్టర్ మారు వందన సమర్పణ చేసారు. సదస్సులో పాల్గొన్న అనేకమంది పలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

ఉర్దూ యూనివర్సిటీ శాఖ ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గుంటూరులో డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్శిటీ శాఖను ఏర్పాటుచేయడం అభినందనీయమని ఆలిండియా మిల్లీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. యూనివర్శిటీ శాఖ ఏర్పాటుచేసేందుకు కృషి చేసిన మైనారిటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ.ఎం.డి. ఇంతియాజ్ అహ్మద్‌ను మిల్లి కౌన్సిల్ సభ్యులు శనివారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈసందర్భంగా షేక్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు పరిసర ప్రాంత వాసుల చిరకాల కోరికపై సానుకూలంగా స్పందించి గుంటూరు నగరంలో యూనివర్శిటీ శాఖ ఏర్పాటు, భవన నిర్మాణానికి అనుమతి లభించిందన్నారు. అలాగే డాక్టర్ అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్శిటీ మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం రు. 51.40 కోట్లు ముఖ్యమంత్రి మంజూరుచేశారని అన్నారు. వీటితో పాటు 175 మదరసాలలో మోడ్రన్ ఎడ్యుకేషన్ బోధించేందుకు టీచర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో మజ్లిసుల్ ఉలేమా ప్రతినిధులు ముఫ్తి అబ్దుల్ బాసిత్, ముఫ్తి యూసుఫ్, ముఫ్తి హబీబ్ మౌలానా, డాక్టర్ ఇషాక్, మౌలానా ఫారూఖ్ సిద్దిఖ్, కృష్ణా జిల్లా ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ రెహమాన్, ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్ మతీన్, ట్రెజరర్ మహ్మద్ ఖలీలుల్లా, టైర్ అసోసియేషన్ అధ్యక్షులు బాబావలి, షఫీ అహ్మద్ పలువురు పాల్గొన్నారు.

ఇంతియాజ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సేవకు నిలువెత్తు రూపం మెర్ల చంద్రశేఖర్

మూర్తీభవించిన దాన తేజం కనుమరు గై నేటికీ ఏడాది అవుతోంది. సేవకు ప్రతిరూపం, తోటి వారికి సహాయం చేయాలనే గొప్ప సంకల్పం ఆయనది. సాయం ఉన్న చోటే దైవం ఉంటుందని, సాయం చేసే ప్రతి ఒక్కరూ దైవంతో సమానమని భావించే ప్రతి ఒక్కరికీ వినిపించే ఒకే ఒక్క పేరు మెర్ల చంద్రశేఖరరావు. గాలి ప్రాణ వాయువై జీవుల్ని బతికిస్తుంది. చెట్లు కమ్మని పండ్లు ఇచ్చి క్షుద్బాధ తీరుస్తాయి. నదులు తియ్యని నీరిచ్చి దాహార్తిని ఉపశ మింపజేస్తాయి. ప్రకృతికి వనరులను ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియదు. ప్రకృతి నుండి అందిపుచ్చుకున్నాడు ఏమో ఆయనది అదే బాట. పోయేటప్పుడు వెంట ఏమీ రాదు. ఉన్నప్పుడే సమాజానికి ఏదైనా చేయాలి. ఈ మాటలు చెప్పినంత సులువుగా ఆచరణ సాధ్యపడదు. అలా చేయాలంటే చాలా గొప్ప మనసు ఉండాలి.. తోడ్పాటును అందించే కుటుంబ సభ్యులు కావాలి. మనిషి పుట్టినప్పుడు ఏదీ తీసుకురాడు పోయేటప్పుడు ఏదీ తీసుకుపోడు. కానీ ఉన్నంతకాలం తాను, తన కుటుంబం బాగుండాలనే తపిస్తాడు. కానీ ఇతరుల కంటే ఉన్నతంగా ఆలోచిస్తూ సాయం కోసం ఎదురుచూసే వారికి తానున్నానంటూ అందించడంలో మెర్ల ముందుండే వారు. జీవితానికి తోడ్పాటు నందించిన సమాజానికి ఏదైనా చేయాలనే ఆయనకు కలిగిన ఆలోచన ఎంతో మంది మానసిక వికలాంగులకు ఒక గొప్ప వరం అయ్యింది. భౌతికంగా ఆయన లేకున్నా ఆయన బాటలోనే కుటుంబ సభ్యులు ముందుకు నడుస్తూ మానసిక వికలాంగులకు తోడుగా నీడగా నిలిచారు. మెర్ల జీవించి ఉన్నంతకాలం గన్నవరం నియోజకవర్గంలో బలమైన కాపు నాయకుడు అయినప్పటికీ అన్ని తరగతుల ప్రజల నుండి ఆయనకు ఆదరాభిమానాలు దక్కాయి. చిరంజీవికి అత్యంత సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. గన్నవరంలో చిరంజీవి పర్యటన సందర్భంగా అన్నీ తానై పర్యటన నడిపించిన విషయం ప్రజలందరికీ సుపరిచితం. కరోనా సమయంలో పేదల ఆకలి తీర్చి అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడుగా కీర్తించబడ్డారు.



సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మెర్ల చంద్రశేఖర్ (ఫైల్)

మెర్ల రామమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శిగా మెర్ల రామమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున 1988 కీర్తిశేషులు డాక్టర్ మెర్ల కళ్యాణి 14 మంది పిల్లలతో స్పెషల్ స్కూల్ ఫర్ మెంటల్లీ చాలెంజర్ చిల్డ్రన్ సంస్థను స్థాపించారు. కార్యదర్శిగా వ్యవహరిస్తూ అన్నీ తానై చంద్రశేఖరరావు నడిపించారు. ఈ ట్రస్టు ద్వారా మదర్ అండ్ చైల్డ్ కేర్ పోగ్రాంలో భాగంగా గన్నవరం పరిసర ప్రాంతాల్లోని 22 గ్రామాల్లో గర్భవతి అయిన మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, అవసరమైన ఐరన్ మెడిసిన్ టానిక్ మొదలైనవి అందించారు. డాక్టర్ కళ్యాణి నర్సింగ్ హెరీమ్ ద్వారా కొన్నేళ్లపాటు పేదలకు అవసరమైన ఉచిత మెడికల్ సర్వీస్ ఫ్రీ డెలివరీ నిర్వహించారు. ఈ ట్రస్టు ద్వారా 1396 ఉచితంగా పోలియో ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. రాయల్ ఫిజియోథెరపీ ట్రైనింగ్ కాలేజ్ ఏర్పాటు చేశారు. మానసిక వికలాంగులకు అన్నీ తానై నిలిచారు మెర్ల చంద్రశేఖర్. రాష్ట్రంలో పౌల్ట్రీ పారిశ్రామికవేత్తగా, పెద్ద వ్యాపారిగా, రైతుగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా కొనియాడబడిన చంద్రశేఖర్ జనంగుండెల్లో నిలిచివుంటారు. ఆయన ఆశయాల బాటలోనే ముందుకు సాగుతారు. గన్నవరానికి చెందిన మెర్ల చంద్రశేఖరరావు 2-2-1958లో పుట్టారు. 1-6-2022న తుదిశ్వాస విడిచారు.

మానసిక వికలాంగుల సేవ ఎంతో గొప్పది

అజ్జంపూడి లోని మానసిక వికలాంగుల వసతి పాఠశాల ఏర్పాటుచేసి పట్టుదలతో వారిని అధిగమించడానికి ట్రస్ట్ ద్వారా ఎంతో కృషిచేశారు మెర్ల చంద్రశేఖరరావు. పుట్టుకతోనే శారీరక లోపం ఉన్న వారిని ఆదరించి అక్కున చేర్చుకుని వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దటానికి తనవంతుగా విశేషంగా కృషిచేశారు. మానసిక వైకల్యంతో పుట్టిన వారిని జీవితాంతం పసిబిడ్డల్లా వారి ఆలనాపాలనా చూడాల్సిందే. శారీరక వికలాంగులను ఆదుకునేందుకు అనేక ట్రస్టులు, సంస్థలూ ఉన్నా మానసిక వికలాంగులకు ఆసరాగా నిలిచే సంస్థలు బాగా తక్కువే. మానసిక పరిస్థితి సరిగా లేని వారిని ఒక్కోసారి నియంత్రించడం కష్టమవుతోంది. అందువల్లే వారి పట్ల దాతలు, సంస్థలు ఏర్పాటుకు స్పందన తక్కువగా ఉంటోంది. కానీ ఇతరులకు భిన్నంగా ఆలోచించే డాక్టర్ కళ్యాణ్, చంద్రశేఖర రావులకు అవేమీ కనిపించలేదు. మెర్ల రావమ్మ ట్రస్ట్ ద్వారా నిజమైన బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో అజ్జంపూడి గ్రామంలో మెర్ల రావమ్మ మానసిక వికలాంగుల పాఠశాలను స్థాపించి ఇరవై ఐదు సంవత్సరాల పైబడి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎంతో మంది మానసిక వికలాంగులు ఆయన చల్లని చూపుతో వసతి పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్న ఈ పాఠశాల నిరంతరాయంగా కొనసాగుతోంది. మెర్ల చంద్రశేఖర్ కుమారుడు, యువ పారిశ్రామికవేత్త మెర్ల వంశీ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిరంతరం సేవలు కొనసాగించటం విశేషం.

-కంచర్ల చిన్నా, సర్పంచ్ , అజ్జంపూడి.

వైఎస్ఆర్ జలకళతో రైతులకు ఎంతోమేలు : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్‌జళకళ ద్వారా రైతుల కోసం ఉచితంగా బోరుబావులను ఏర్పాటుచేస్తోందని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామ పంచాయతీ

పనులను ప్రారంభిస్తున్న కైలే అనిల్‌కుమార్

పరిధిలోని తాతయ్య రామ్మోహనరావు పొలంలో బోరుకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. నవరత్నాల్లో భాగంగా రైతులకు ఉచితంగా బోరుబావిలను తవ్విస్తామన్న హామీని జగన్ నెరవేరుస్తున్నారన్నారు. తాడంకిలో రూ.3.20 లక్షలతో ఈ బోరును ఏర్పాటుచేస్తున్నారన్నారు. పమిడిముక్కల మండలానికి ఎనిమిది బోరు బావులు మంజూరయ్యాయన్నారు. పమిడిముక్కల ఎంపిపి కాసాని వేద సుప్రజ, శౌంరి వెంకటేశ్వరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, ముళ్ళపూడి గ్రామ సర్పంచ్ పక్కాల అంజిబాబు, హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, మారపాక మహేష్‌రావు, విజయరాణి, ఉపాధి హామీ ఏపీఓ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

గన్నవరంలో ఆదివారం జరగనున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని నాయకులు, పార్టీ శ్రేణులకు టిడిపి ఉంగుటూరు మండల అధ్యక్షులు, గన్నవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఆరుమళ్ల కృష్ణారెడ్డి కోరారు. ఉంగుటూరులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి పాలనలో ప్రజలకు సరిగా మేలు జరగటం లేదన్నారు. టిడిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు.

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

ప్రజాశక్తి-పెదపారుపూడి

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కూచిపూడి నాగఆదిత్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములపల్లి నరసింహారావు, కూచిపూడి సుబ్బయ్య, జుజ్జువరపు బాబ్జి, మెండెం దాసు, నాని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో దిట్ట

ఏడు బ్రాంచ్‌లతో ప్రగతిపథంలో దూసుకుపోతున్న జి.వి.అకాడమీ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల కేంద్రంలోని జివి అకాడమీ విద్యారంగంలో సరికొత్త ఒరవడితో ముందుకు సాగుతోంది. విద్యారంగంలో సరికొత్త విద్యాబోధనను అందజేయటం ద్వారా నేటి పోటీ ప్రపంచంలో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని సాంకేతిక శిక్షణ ఇవ్వటంలోనూ ప్రగతిపథంలో ముందుకు సాగుతోంది. ఇక్కడ చదువుతున్న విద్యార్థురుల్లో ఆల్‌రౌండ్ ప్రతిభ ఉండేలా కృషిచేస్తోంది. పలు ప్రాంతాలకు ఈ జివి అకాడమీ విస్తరించింది. ఆయా ప్రాంతాల్లో విద్యా కుసుమాలుగా విద్యార్థులను తీర్చిదిద్దుతోంది.

అవనిగడ్డ నియోజకవర్గం పరిధి కోడూరులో ఏర్పాటైన జీవీ అకాడమీ ప్రగతిపథంలో దూసుకుపోతోంది. గత 6 సంవత్సరాల క్రితం సాఫ్ట్‌వేర్ రంగంలో నూతన అధ్యయనానికి ఒరవడి సష్టించి కోడూరు మండలానికి చెందిన వెంపటి గోపీచంద్ సారధ్యంలో ఈ అకాడమీ ఏర్పాటైన విషయం తెలిసిందే. జివి అకాడమీ విద్యా సంస్థ నేడు ఎడ్లపాడు, తాడేపల్లిగూడెం, ఊటుకూరు, గంపలగూడెం, మధిర, ఎర్రుపాలెం ఇలా వివిధ ప్రాంతాల్లో ఏడు బ్రాంచ్‌లను స్థాపించి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతూ తల్లిదండ్రుల మన్నలను పొందుతున్న జివి ఎకాడమీ సంస్థ మరిందరికో ఉపాధిని చూపిస్తోంది. పదోతరగతిలో ఊటుకూరు బ్రాంచ్‌కు చెందిన ఆర్.శ్రీ వర్షిత 600కుగాను 591 మార్కులు సాధించింది. కోడూరు మండలంలోని జివి అకాడమీ విద్యా సంస్థలో జి.హాసిని శ్రీ తనయ 600కుగాను 577 మార్కులు, సిహెచ్ జస్వంతి 574 మార్కులు సాధించారు. తెలుగు-99, హిందీ-98, ఇంగ్లీష్-98, మ్యాథ్స్ -100, సైన్స్ -100, సోషల్ -99లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.

వృత్తి విద్యల్లో శిక్షణకు ప్రాధాన్యత

జివి అకాడమీ సంస్థల అధినేత వెంపటి గోపీచంద్

ఈ సందర్భంగా జివి అకాడమీ సంస్థల అధినేత వెంపటి గోపీచంద్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులకు చదువు ఒక్కటే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా నిర్వహించి ఏ విద్యార్థి ఏ వృత్తి పట్ల నైపుణ్యత కలిగి ఉన్నాడో కనుగొని వారి ఆలోచన విధానాలకు తగ్గట్టుగా తర్ఫీదు అందిస్తూ ప్రోత్సహిస్తున్నాం. స్పోర్ట్స్ , డాన్స్, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారికి తగ్గట్టుగా ప్రోత్సహిస్తూ వారికి జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషిచేస్తున్నాం. మా విద్యాసంస్థలలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు సంబంధించి అన్ని రకాల సంప్రదాయ పండుగలు నిర్వహిస్తున్నాం. మా విద్యాసంస్థలో చదివే విద్యార్థులకు వారి తల్లిదండ్రుల కష్టం వారికి తెలియజేయడానికి స్కూల్ పరిసర ప్రాంతంలో ఉన్న అర ఎకరం పొలం కౌలుకు తీసుకుని విద్యార్థులతో వ్యవసాయం చేయించి పండించిన పంటను వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలకు అందజేస్తున్నాం. విద్యార్థులకు సేవా గుణం అలవర్చుడానికి హెల్పింగ్ హాండ్స్ పేరుతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు మా పాఠశాల విద్యార్థులు చేస్తున్నారు. మా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఏటేటా అత్యుత్తమ ఉత్తీర్ణత సాధిస్తున్నారు. విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీస్తున్నాం. పరిపూర్ణమైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నాం.

జూన్ 24, 25 తేదీల్లో 'సమన్విత' కార్యశాల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సజనాత్మక రచనా రంగం పట్ల ఆసక్తి కలిగిన యువతీ యువకులను ప్రోత్సహించాలన్న ఆశయంతో 'సమన్విత' 2017లో ప్రారంభించారు. ప్రతియేటా పుస్తక పరిచయాలు, ప్రచురణలు చేస్తున్నారు. ఈ యేడాది జూన్ 24, 25 తేదీల్లో సమన్విత, సేఫ్, జి.ఆర్.కె., పోలవరపు సాంస్కతిక సమితి ఆధ్వర్యంలో కష్ణాజిల్లాలోని చినముత్తేవిలో కథా కార్యశాల నిర్వహించనున్నారు. కథలు రాయాలనే ఆసక్తిగల ఔత్సాహిక రచయితలు, రచయిత్రులను ఈ కథా కార్యశాలకు ఆహ్వానిస్తున్నారు. ప్రఖ్యాత కథా రచయిత ఖదీర్ బాబు ఈ కథాశాల పర్యవేక్షిస్తారు. ఈ కార్యశాలలో పాల్గొన్న వారు రాసిన కథలను పుస్తకంగా ప్రచురిస్తారు. ఈ కార్యశాల రెండురోజులు జరుగుతుంది. వయో పరిమితి లేదు. యువతీ యువకులకు ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు వివరాల కోసం శాంతిశ్రీ - 8333818985, శమంతకమణి - 9491962638, ఉషారాణి - 9492879210ను సంప్రదించగలరు. లేదా samanvitha1970@gmail.com కి మెయిల్ చేయవచ్చు. ప్రవేశ రుసుము రూ. 100 పంపి పేరు నమోదు చేసుకోవాలి. ఈ కార్యశాలకు వచ్చేవారు జూన్ 23వ తేదీ రాత్రికి విజయవాడకు చేరుకోవాలి. అక్కడి నుండి చినముత్తేవికి, తిరిగి 25వ తేదీ సాయంత్రం విజయవాడకు ప్రయాణ ఏర్పాటు ఉంది. అలాగే 23 రాత్రి నుండి 25 సాయంత్రం వరకు వసతి, భోజన సదుపాయాలు ఉంటాయి. పరిమితంగా అవకాశాలు ఉన్నందున రెండు రోజులు తమతో ఉండి, కథలు రాయడం పట్ల అవగాహన, నైపుణ్యం మెరుగు పరుచుకోవాలనుకునే వారు వెంటనే సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్‌కు జూన్ 10వ తేదీ వరకు గడువు ఉంది.

అంబేద్కర్ పార్కు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం అధికారులతో కలిసి కష్ణలంక జాతీయ రహదారి ప్రక్కన గల అంబేద్కర్ పార్కును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పార్కులో జరుగుతున్నవంటివి పునరుద్ధరికరణ పనులను, గ్రీనరీని పరిశీలించినారు. ఈ పర్యటనలో ఏ.డి. హెచ్ శ్రీనివాసు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ వాహనం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 16 వ డివిజన్ పోలీసు కాలనీ ప్రాంగణంలో ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ - రీ యూజ్ - రీ సైకిల్) కేంద్రాన్ని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త ఉత్పత్తిని తగ్గించేందుకు నగరంలోని 64 వార్డులలోని ముఖ్యప్రాంతాల్లో 67 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా జోనల్ కమిషనర్-3 ఎం. క్రిష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల, హెల్త్ ఆఫీసర్ డా.ఇక్బాల్ హుస్సేన్, స్వయం సహాయక సంఘ సభ్యులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ ద్వారా వ్యర్థాల పునర్వియోగం

వాహనం ప్రారంభోత్సవంలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మేరీ లైఫ్ - మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ రీసైకిల్ రియూజ్) వాహనం ద్వారా సేకరించిన వ్యర్థాలను పునర్వినియోగంతోపాటు ఉపయోగంలోనికి తీసుకురానున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ రీసైకిల్ రియూజ్) వాహనాన్ని ఆయన శనివారం తన విడిది కార్యాలయం వద్ద ప్రారంభించారు. తన గృహంలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజల జీవన శైలిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసినవారమవుతామన్నారు. ప్రజలు వద్ద ఉన్న వ్యర్థాలను సేకరించి వాటిలో పునర్వినియోగానికి పనికి వచ్చే వాటిని ఉపయోగంలోనికి తీసుకురావడం, పనికి రాని వ్యర్థాలను డంపింగ్‌యార్డ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. ఆర్ఆర్ఆర్ పద్ధతిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. తక్కువ వినియోగం (రెడ్యూస్) పునర్వినియోగం (రియూజ్) శుద్ధి చేసి వినియోగం (రీసైకిల్) విధానాలు వ్యర్థాల నివారణకు స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ ద్వారానే సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన నేల, మంచి గాలి ప్రజలకు అందుతాయన్నారు. పర్యావరణం దెబ్బతినడం వలన వాతావరణంలో పెనుమార్పులను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ముఖ్యంగా ఉపయోగించని, పాడైన కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, సిడిలు, బ్యాటరీలు, ఎల్ఇడి బల్బులు, ఎలక్ట్రానిక్ వస్తువులు పర్యావరణానికి హాని కలిగిస్తాయన్నారు. పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వాటిని ప్రత్యేకంగా సేకరించేందుకు కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేట్ రంగంలోని కొన్ని సంస్థలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి ప్రోసెస్ చేస్తున్న విధానాన్ని పరిశీలించి ప్రభుత్వ పరంగా అమలు చేసే విధంగా పరిశీలిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. రాబోయే రోజుల్లో విజయవాడ నగరానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా ప్రజలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ మాట్లాడుతూ నగరంలో 67 ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఈనెల 20 నుండి జూన్ 5వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట మధ్య ప్రజల వద్ద నిరుపయోగంలో ఉన్న వస్తువులను సేకరించనున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఆర్ఆర్ఆర్ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల వద్ద ఆర్థిక మొత్తంలో నిరుపయోగంలో ఉన్న పాత పుస్తకాలు, పాత దుస్తులు, పాత షూస్, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూల వ్యర్థాలు, ఎలక్ట్రానిక్, వస్తువులు ఉంటే 8181960909 నెంబర్‌కు ఫోన్ చేయాలని, అప్పుడు ఇంటివద్దకే ఆర్ఆర్ఆర్ వాహనాన్ని పంపి నిరుపయోగంలో ఉన్న వస్తువులను సేకరిస్తారని తెలిపారు. సేకరించిన వాటిలో ఉపయోగపడే వస్తువులను స్వచ్ఛంద సంస్థల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని దినకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, ఎంఎల్‌సి యండి రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్లు అవుతూ శ్రీ శైలజారెడ్డి, బెల్లం దుర్గ, సబ్ కలెక్టర్ అదితి సంగ్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలి

స్వయం సహాయక సంఘాల మహిళలకు కలెక్టర్ సూచన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార పారిశ్రామిక రంగాలలో కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఇందుకుగాను బ్యాంకులు రుణాలను మంజూరు చేసి మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యాపార పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించేందుకు శనివారం గొల్లపూడిలోని టిటిడిసి భవనంలో నిర్వహించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల యంత్ర సామాగ్రి ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేసుకోవాన్నారు. ఇటీవల సమాజపరంగా వస్తున్న మార్పులను గమనించి అందుకు అనుగుణంగా వ్యాపార అవకాశలపై దృష్టి పెట్టాలన్నారు. ఆహారపు ఆలవాట్లు, జీవన శైలి, సాంకేతికంగా వస్తున్న మార్పులు వ్యాపార అవకాశాలకు దోహదపడతాయన్నారు. జిల్లాలో సుమారు 23 వేల స్వయం సహాయక బృందాలలో 2 లక్షల 35 వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారన్నారు. వీరికి ఆర్థిక సహకారం అందించి సమాజంలో ఉన్నత స్థాయిని కల్పించేలా వ్యాపార రంగాలలో అవకాశాలను కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా కారం, పిండి మిషన్లు, చపాతి తయారీ మిషన్లు, ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లు, ఉద్యాన పంటలకు అవసరమైన డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక యంత్రపరికరాలకు సంబంధించిన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ డిల్లీరావు మహిళలకు సూచించారు. యంత్ర పరికరాల కొనుగోలుకు అవసరమైన పెట్టుబడికి ప్రభుత్వం నుంచి అందించే సబ్సిడీకి తోడు బ్యాంకులు అవసరమైన రుణాలను మంజూరు చేసి మహిళలను పారిశ్రామిక రంగంవైపు ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఐఎస్ఎస్ మూర్తి,ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ మల్లికార్జునరావు, ఏపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ కె.సుభాని, ఎల్‌డిఎం ప్రియంక, కెనరా బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధికారులు, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు సీత, వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నాగమణమ్మ, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాస్‌రావు, జిల్లాకు చెందిన డిపియం, ఎపియంలు, మండల సమైఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

26న రాజధానిలో ఇళ్ల పట్టాల పంపిణీ

తెలిపారు. 26వ తేదీన పట్టాల పంపిణీ సందర్భంగా జరిగే బహిరంగ సభకు ఎన్‌టిఆర్ గుంటూరు జిల్లాల నుండి సుమారు 60 వేల మంది వరకు హాజరు కానున్నారన్నారు. విజయవాడ నగరానికి సంబంధించి లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి 30 వేల మంది సభకు హాజరయ్యేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకు 500 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. అవసరమైతే అదనపు బస్సులను ఏర్పాటు చేయడంతోపాటు సభకు హాజరయ్యేవారికి ఉదయం అల్పహారం, త్రాగునీరు, మజ్జిగ పాకెట్లను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామని, సభ పూర్తయిన అనంతరం ప్రజలు తిరిగి వారి గృహాలకు చేరుకునే వరకు ప్రతి భాధ్యతలు తీసుకోవాలని అధికారులకు స్పష్ట మైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, విజయవాడ పశ్చిమ, మధ్య నియోజకవర్గాల శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణువర్ధన్ శాసనమండలి సభ్యులు యండి. రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ, స్థానిక నాయకులు కడియాల బుచ్చిబాబు, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, నగరపాలకసంస్థ డిప్యూటి కమిషనర్ సత్యవతి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

హాల్లో జరిగింది. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ పి.జాషువా, జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్, ఏఎస్పీలు రామాంజనేయులు, ఎవి.ప్రసాద్, పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు, ముఖ్యమంత్రి అంతర్గత భద్రతా విభాగం అధికారులు యుగంధర్, మురళీధర్ తదితరులు కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. తొలుత తపసిపూడి పోర్టు అభివద్ధి పనులు జరిగేచోట ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ -1 వద్ద భద్రతా ఏర్పాట్లు కలెక్టర్, జిల్లా ఎస్పీ, సీఎంఒ అధికారులు పశీలించారు. ముఖ్యమంత్రి హెలీకాప్టర్ దిగిన వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారని, అనంతరం భూమిపూజ జరిగే ప్రదేశానికి ముఖ్యమంత్రి వెళతారని అన్నారు. హారతి ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఉడెన్ ప్లాట్ ఫామ్ కలెక్టర్, ఎస్పీ పరిశీలించి తగిన విధంగా ధృడపరచాలని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి పైలాన్‌ను ఆవిష్కరిస్తారన్నారు. పైలాన్ ఏర్పాటు నిర్మాణ పనులు పరిశీలించి చుట్టూ బ్యారికేడింగ్, గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు, భూమిపూజ, పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలల్లో పాల్గొనే వీఐపీల జాబితాలు ముందుగా సిద్ధం చేసుకోవాలని, సీఎం రాకకు ముందుగా వీఐపీలు వేచివుండేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. భూమిపూజ కార్యక్రమం, హారతి వద్ద అవసరమైన బ్యారికేడింగ్, షామ్యానాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పోలీస్ పెరెడ్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ -2 వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. రెండు హెలిప్యాడ్ వద్ద మెడికల్ ప్రోటోకాల్ ప్రకారం వైద్యులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. హెలిప్యాడ్-2 వద్దకు ముఖ్యమంత్రి చేరుకున్నాక సభాస్థలి వరకు రోడ్‌షో నిర్వహిస్తారన్నారు. రోడ్డుకు రెండు వైపులా మెష్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది సూచించారు. పైలాన్ వద్ద, హెలిప్యాడ్ వద్ద, సభాస్థలి వద్ద గ్రీన్రూమ్లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు ఐ. కిషోర్, పద్మావతి, మచిలీపట్నం పోర్టు డవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ డా.వై.విద్యాశంకర్, డిఎస్పీ పార్వతి, కెఆర్ఆర్సీ డిప్యూటీ కలెక్టర్ శివనారాయణ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ డా.జి.గీతాబాయి, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ఠాగూర్' గ్రంథాలయాన్ని పరిశీలించిన మస్తానయ్య

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఠాగూర్ గ్రంధాలయాన్ని శనివారం సీమాట్ డైరెక్టర్ వి.యన్.మస్తానయ్య సందర్శించారు. గ్రంథాలయంలో విభాగాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం గ్రంథాలయంలో జరుగుచున్న వేసవి విజ్ఞాన శిబిరంను కూడా సందర్శించారు. ఉదయం 8 గంటలకు టి.సునితమ్మ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాలను చెప్పించారు. 9 గంటలకు క్రాఫ్ట్స్ తరగతి, 10 గంటలకు స్పోకెన్ ఇంగ్లీష్, 11 గంటలకు డాన్స్ క్లాస్ జరిగాయి. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, గ్రంథాలయాధికారిణి కె.రమా దేవి, గ్రేడ్ 3 గ్రంథ పాలకురాలు వై.ధన లక్ష్మి, సిబ్బంది కే.రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి పనిదినాలను ఏడాదికి 200కు పెంచటంతోపాటుగా కూలీలకు ఇచ్చే రోజువారీ వేతనాన్ని రూ.600 చొప్పున ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయా సంఘాల నాయకులు ఉపాధి కూలీల పనిప్రదేశాలకు వెళ్లి వారి సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. గుడివాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి డిమాండ్‌చేశారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలోని ఉపాధి హామీ

గుడివాడలో

ఘంటసాలలో

చల్లపల్లిలో

మచిలీపట్నం రూరల్‌లో

కూలీల దగ్గరకు ప్రజాసంఘ నాయకులు వెళ్లి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువమంది తమకు 100 రోజులు కూడా పని దినాలు కల్పించడం లేదని వాపోయారు. గతంలో పలుగు, పార, టెంట్ హౌస్, మంచినీళ్ళు, సమ్మర్ అలవెన్స్ ఇచ్చేవారన్నారు. ఇప్పుడు అవి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.272 సరిపోవటం లేదనీ, రూ.600 పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పి.రజిని తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిధిలోని మంగళాపురంలో పంచాయతీ కార్యదర్శి జీవి సుబ్బారావు, సర్పంచ్ డొక్కు నాగేశ్వరావులకు సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధి హామీ కూలీలకు రూ.600 వేతనం ఇవ్వాలనీ, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని కోరారు. **మచిలీపట్నం రూరల్ :** ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం మండలం లోని హుస్సేన్ పాలెం ,బుద్దాల పాలెం గ్రామాల్లో పర్యటించి ఉపాధి కూలీల సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయల శివనాగరాణి మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చౌటపల్లి రవి,మాదాల వెంకటేశ్వరరావు, సిఐటియు మచిలీపట్నం రూరల్ కార్యదర్శి సిహెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల :** ఐకమత్యంతో పోరాడి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు పిలుపునిచ్చారు. ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘ మండల నాయకులు మేడంకి వెంకటేశ్వరావుతో కలిసి ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఈనెల 29న బందరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఉపాధి కార్మికులు పడమటి వెంకటేశ్వరమ్మ, వెంకటరమణ, కృష్ణవేణి, గౌరిపర్తి కోటేశ్వరమ్మ, లుక్కా గణపతి, పడమటి శ్రీనివాసరావు, వేంకటాద్రి, రమేష్, నాగశ్వరరావు పాల్గొన్నారు.

వంటకాల్వ శుభ్రం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ కేఈబి కెనాల్ ఆర్టీసీ బస్టాండ్ లాకుల వద్ద నుండి నాగాయలంక వెళ్లే వంటకాలవ పరిశుభ్రం చేసే పనులను పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలువలోని చెత్త వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమం గ్రీన్ అంబాసిడర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల చేత నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు పర్యవేక్షణలో కాలువలను పరిశుభ్రం చేసే

అవనిగడ్డలో

పనులను నిర్వహిస్తున్నారు. దీనిపై జీవోను వివరణ కోరగా డిపిఒ ఆదేశాల మేరకు ఈ పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. **మోపిదేవి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోపిదేవిలో కెనాల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మోపిదేవి పంచాయతీ కార్యదర్శి కమ్మిలి త్రిపుర సుందరి ఆధ్వర్యంలో మోపిదేవి ఎస్సీ కాలనీ సమీపంలోని 11వ నెంబర్ కాలువలో కెనాల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికులు కాలువలోని చెత్తాచెదారాన్ని, గుర్రపు డెక్కను తొలగించి శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ నందిగం మేరీ రాణీ, ఈవోఆర్డి అరుణకుమారి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కేశగాని రాముతో పాటు గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవిలో

పోర్టు పనుల్లో అవకాశం కల్పించాలి

కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

పోర్టు నిర్మాణ పనుల్లో స్థానిక భవన నిర్మాణ కార్మికులకు అవకాశం కల్పించాలని కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు డిమాండ్‌చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో వివిధ వృత్తుల కార్మికుల ఆధ్వర్యంలో మచిలీపట్నంలో (ఓడరేవు) పోర్టు నిర్మాణం చేయాలని తద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మచిలీపట్నంలో పోర్టు నిర్మించాలని జరిగిన ఉద్యమాల్లో ఈ ప్రాంత ప్రజానీకంతో పాటు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, అధికారులకు వినతి పత్రాలు అందించి అగ్రగామిగా ఉన్నారన్నారు. ముచ్చటగా మూడోసారి పోర్టు పనులకు శంకుస్థాపన జరుగుతోందన్నారు. ఈ సారైనా పోర్టు పనులు పూర్తి చేసి ప్రారంభిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మచిలీపట్నం ప్రాంతంలో ఉపాధి

లేక వలసలు పోతున్నారని, అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వలసల పరంగా జనాభా కూడా తగ్గుతుందని తెలిపారు. వి.వి.రమణరావు మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని బిల్డింగు నిర్మాణ కార్మికుల మనవిని ముఖ్యమంత్రి ఆలకించాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంక్షేమ బోర్డు పథకాలను పునర్ధించాలని, పెండింగ్ క్లైమ్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ తాఫీ పనివార్ల సంఘం నాయకులు ఎండి అక్బర్, పెయింటర్ సంఘం నాయకులు బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ కోర్సు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ఉయ్యూరు : అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ మేసన్ కోర్సులో శిక్షణకు నిరుద్యోగ యువతీ యవకులనుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఉయ్యూరులోని నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) సెంటర్లో పై కోర్సులకు ఈనెల నుంచి శిక్షణకు బ్యాచ్లు ప్రారంభమవుతాయని 8వ తరగతి అంతకంటే ఎక్కువ చదివి 16 నుంచి 40సంవత్సరాల లోపు వయస్సు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ కోర్సు 45 రోజులు, అసిస్టెంట్ మేసన్ 30 రోజుల వ్యవధిలో పూర్తవుతుందని, కోర్సు పూ ర్తి చేసిన వారికి ఎన్ఎస్ఓసీ, ఏపిఎస్ఎస్డీసీ నుండి సర్టిఫికెట్ అందించి ప్లేస్మెంట్‌చూపుతామన్నారు. ఆధార్, బ్యాంక్ పాస్బుక్, స్టడీ సర్టిఫికెట్, 10వ తరగతి సర్టిఫికెట్ జిరాక్స్, రెండు పాస్పోర్టు ఫోటోలతో ఉయ్యూరు బస్ స్టాండ్ వెనుక ఉన్న నేక్ సెంటర్ కు హాజరుకావాలన్నారు.

స్టేట్ బ్యాంక్ మేనేజర్‌గా పాలలోచనాచారి

ప్రజాశక్తి - మొవ్వ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూచిపూడి బ్రాంచ్ మేనేజర్‌గా ఎ.పాలలోచనాచారి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా కూచిపూడి బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసిన జి.సుమతి తాడిగడప బ్రాంచ్‌కు బదిలీ కావడంతో తెనాలి బ్రాంచ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పాలలోచనాచారి బదిలీపై కూచిపూడి బ్రాంచ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు బ్యాంకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

వైఎస్ఆర్ బీమాతో ఎంతోమేలు

ప్రజాశక్తి-ఘంటసాల

వైఎస్సాఆర్ బీమాతో బడుగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఘంటసాల మండల పరిధిలోని తాడేపల్లి గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వరరావు 2021 ఆగస్టులో గుండెపోటుతో మృతి చెందగా,

వైఎస్సాఆర్ బీమా పథకం కింద ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు ఆ కుటుంబానికి లబ్ధి చేకూరింది. గుత్తా వెంకటేశ్వరరావు సతీమణి గుత్తా రాజేశ్వరి 2022 అక్టోబర్ 10వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో వైఎస్సాఆర్ బీమా పథకానికి అర్హురాలు కావటంతో రూ.5 లక్షలు నామిని అయిన కుమారుడు గుత్తా భూపతి మహేష్ బ్యాంక్ అకౌంట్లో వారం రోజుల క్రితం జమ అయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం సర్పంచ్ పడమటి సీతామహాలక్ష్మి, కొత్తపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు తాతినేని వెంకట కష్ణారావు పంచాయతీ కార్యదర్శి సిహెచ్.వి.ఎస్.నాగమణిలు ఆ కుటుంబసభ్యులను కలిసి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవటంతో కుంగిపోయిన పిల్లలకు ధైర్యం చెప్పి వైఎస్సాఆర్ బీమా పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.6 లక్షల లబ్ధి చేకూరినట్లు వివరించారు. అర్ధాంతరంగా తల్లిదండ్రులు చనిపోయిన వైయస్సార్ బీమా పథకం ద్వారా తమను ఆదుకుంటున్న ప్రభుత్వానికి అధికారులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తాతా సీతారామయ్య, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సోమిశెట్టి బాబ్జి, వలంటీర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-చల్లపల్లి

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వల్ల పర్యావరణాన్ని కాపాడొచ్చునని మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మంగళాపురంలో మిషన్ లైఫ్ ఫర్ ఎన్విరాన్మెంట్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా శనివారం మండల పరిధిలోని మంగళాపురంలో పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీవి సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేర్ని నాని ప్రత్యేక పూజలు

మోపిదేవి : మోపిదేవిలోని శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన పేర్ని నాని కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా గోమాతకు పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు పేర్ని నాని కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేర్ని నాని కుటుంబ సభ్యులను ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించారు.

22 మందికి కంటి పరీక్షలు

గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ శిబిరంలో 22మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 9మందికి ఆపరేషన్ అవసరం కాబడినట్లు వైద్యులు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి మంగళవారం బొమ్ములూరు లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ (ట్రెజరర్), సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుండి మిత్ర క్రికెట్ టోర్నమెంట్

- వైద్యులు, వైద్య సిబ్బందికి మాత్రమే

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిత్యం వైద్య సేవలతో బిజీగా ఉండే వైద్యులు. వైద్య సిబ్బందికి ఉల్లాసం.. ఉత్సాహం కొరకు మిత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ ఆధ్వ ర్యంలో ఈనెల 21వ తేదీ నుండి ' మిత్ర క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.వి. సత్యనారాయణ తెలిపారు. నగరంలోని హాస్పటల్ కాన్ఫరెన్సల్లో క్రికెట్ టోర్నమెంట్కు సంబంధించిన టీషర్టుల ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గుంటుపల్లి రైల్వే గ్రౌండ్స్ నందు పోటీలు ప్రతి ఆదివారం జరుగుతాయని తెలిపారు. ఈపోటీల్లో వైద్యులు. వైద్య సిబ్బంది పాల్గొనవచ్చని తెలిపారు. మొత్తం 16 జట్లు ఉంటాయని, ప్రతి మ్యాచ్కు 12 ఓవర్లు ఉ ంటాయని, సెమీ ఫైనల్ మ్యాచ్ లకు మాత్రం 15 ఓవర్లు, ఫైనల్ మ్యాచ్కు 16 ఓవర్లు ఉంటాయని తెలిపారు. హాస్పటల్స్ సిబ్బంది మాత్రమే క్రికెట్ జట్టు సభ్యులుగా ఉండాలన్నారు. మ్యాచ్కు మూడు రోజుల ముందు జట్టు సభ్యులు, హాస్పటల్ ఐడి కార్డుతో కమిటీకి ఇవ్వాలన్నారు. ఎవరి కిట్లు వారే తెచ్చుకోవాలని తెలిపారు. అన్ని మ్యాచ్లు ఆదివారాలు మా త్రమే జరుగుతాయన్నారు. ఈపోటీల్లో మొదటి బహుమతి సాధించిన వారికి రు. 10.116లు. రెండవ బహుమతి రు. 5.116లు నగదు బహుమతి. ట్రోఫీ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ అనూష, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మహిళా చదరంగం పోటీల్లో లాస్య ప్రతిభ

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : : నగరంలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల ఫీడ్ రేటింగ్ చెస్ టోర్నీ లో భాగంగా మూడో రోజు అయిన శనివారం 6 వ రౌండ్ ముగిసేసరికి ఎన్టీఆర్ జిల్లా ఉమెన్ ఫీడ్ మాస్టర్ లాస్య జి 6/6 పాయింట్లతో వరుస విజయాలతో దూసుకుపోతుంది. శనివారం జరిగిన ఐదో రౌండ్లో కష్ణాజిల్లా ఉమెన్ ఫీడే మాస్టర్ పి సుప్రీత ఆరో రౌండ్ లో ప్రకాశం జిల్లా ఉమెన్ ఫిడే మాస్టర్ కె సాయి నిరూపమాపై గెలుపొందారు. ఈ మహిళా చదరంగ పోటీలను తిలకించేందుకు నగరంలోని అనేకమంది చిన్నారులు క్రీడాకారులు తరలి వస్తున్నారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా మందులు రాజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ లంకపల్లి మనోజ్ , టోర్నమెంట్ చైర్మన్ అయిన ఇంటి ప్రదీప్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న విజయబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

.అన్నదానానికి విరాళం అందజేత : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆలయము నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకంనకు కీ. శే జనార్దన్ దాస్ మహారాజ్ పేరున సామారంగం చౌక్, విజయవాడకు చెందిన పవన్ కుమార్ రూ.1,01,116లు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబుని శనివారం కలిసి విరాళం అందజేశారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

- 18వ డివిజన్ పర్యటనలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ పేర్కొన్నారు. స్థానిక 18 వ డివిజన్ రాణిగారితోటలో అంటోనీ వీధి , బాలాస్వామి వీధి పలు ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను కమిషనర్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరు పట్టికను కమిషనర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ... హెూటళ్లు, వ్యాపార వాణిజ్య కార్యాలయాల నిర్వాహకులు బహిరంగంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడైనా రోడ్లపై చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెత్త వేస్తున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారులు, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న కమిషనర్

'నేను స్టూడెంట్ సర్' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేను స్టూడెంట్ సర్ చిత్ర యూనిట్ విజయవాడ నగరంలో సందడి చేసింది. ఒక యువకుడు తన సెల్ ఫోన్ పోగొట్టుకున్న నేపథ్యంలో ఎదురయ్యే పరిణామాలను ఈ చిత్రంలో దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించారని హీరో బెల్లంకొండ గణేష్ తెలిపారు. జూన్ 2న ఈ చిత్రం రిలీజ్ కానుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ఒక హెూటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో బెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ నేను స్టూడెంట్ సర్ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాన్ని విజయవాడ నగరం నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పది రోజులపాటు విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో చిత్ర షూటింగ్ కూడా జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తుందని అలాగే పాటలు కూడా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో దర్శకుడు రాఖీ ఉప్పలపాటి, నిర్మాత నాంది సతీష్, జబర్దస్త్ రాంప్రసాద్, కమెడీయన్ రవితేజ పాల్గొన్నారు..

అప్రకటిత విద్యుత్ కోతలు అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతలు అరికట్టాలని టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఒకవైపు వేసవి తీవ్రత, మరోవైపు విద్యుత్తు కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారనీ, ఉడక పోతతో ప్రజలు చాలా చాలా ఇబ్బంది పడుతున్నారనీ, అదనపులోడు రిలీఫ్ పేరుతో, సబ్ స్టేషన్ లు రిపేరు నిమిత్తమని, విద్యుత్తు ను పగలు, రాత్రులు అనీ తేడాలేకుండా రోజుకి నాలుగు, నుంచి ఐదు గంటలు విద్యుత్తు సరఫరాను పూర్తిగా నిలిపివేయడం చాలా దారుణం అని మండిపడ్డారు.

బాబోయ్ ఎండలు...

వారం రోజుల నుండి ఎండలు మండి పోతున్నాయి. రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు అగ్నిగుండాన్ని గుర్తుచేస్తున్నాయి. ఉగ్రభానుడు నిప్పుల వర్షం కురిపిస్తుండడంతో ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఉదయం 7 గంటల నుంచే సూర్యుడు ప్రతాపంతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వీటికితోడు తీవ్ర వడగాలులు వీస్తున్నాయి. ఈవారంలో అత్యధికంగా కంచికచర్లలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాది నమోదైన ఉష్ణోగ్ర తల్లో ఇదే అత్యధికమని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నందిగామలో 47, కోడూరులో 46.2, విజయవాడలో 46, జగ్గయ్యపేటలో 44.8 డిగ్రీల వరకూ అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సగటున కనిష్ట ఉష్ణోగ్రతలు 29 నుంచి 30 డిగ్రీల వరకు, గరిష్ట ఉష్ణోగ్రతలు 44 నుంచి 47 డిగ్రీల వరకు ఉంటున్నాయి.

వీక్షణం

ఎండల తీవ్రతతో ఉదయం 11 గంటల నుండే జనం బయటకు రావడంలేదు. ముఖ్యమైన పనులుంటే తప్ప బయటకు రావడంలేదు. రాత్రి 10 గంటలు దాటినా వేడిమి తగ్గడం లేదు. దీంతో రహ దారులు నిర్మానుష్యంగా కనిపి స్తున్నాయి. ఎండతీవ్రత, వడ గాలులు, ఉక్కపోతకు చిన్న పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. ఫ్యాన్ ఆడకపోతే ఉక్కపోతతో, ఫ్యాన్ ఆడితే వేడిగాలితో ఇబ్బంది పడుతున్నారు. ఎసి లేకుండా ఇళ్లలోనూ ఉండలేని పరిస్థితి నెలకొంటోంది. ద్విచక్ర వాహనదారులు, సైకిళ్లపై వెళ్లేవారైతే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటున్నారు. ఇక ఎండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసు సిబ్బంది అవస్థలు చెప్పనవికావు. ఎండలకుతోడు వేడి గాలుల నేపథ్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద విధులు నిర్వహించ లేకపోతున్నారు. తప్పనిసరి పరిస్థితిలో బయటకు వచ్చిన జనం చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల వారు పట్టణ కూడళ్ళు, గ్రామాల్లో వేసవి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. మజ్జిగ పంపిణీ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు, ఫుడ్ డెలివరీ బాయ్స్, బస్సు, లారీ డ్రైవర్లు, ప్రయాణికులు వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు ముఖాలకు కర్చీఫ్‌లు, స్కార్ఫ్‌లు కట్టుకుంటున్నారు. మరికొందరు టోపీలు ధరిస్తున్నారు. రోడ్లపై మహిళలు ఎక్కువగా గొడుగులు వాడు తున్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో శీతల పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు, ఫ్రూట్ జూస్‌లు, కొబ్బరి బొండాలు, తాటి ముంజులకు గిరాకీ పెరిగింది. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు ఇళ్లలో ఎసిలు, ఎయిర్ కూలర్లు, ఫ్యాన్‌లను ఆశ్రయిస్తున్నారు. ఎండల తీవ్రత, వడగాలుల నేపథ్యంలో ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు రాకపోవడం మంచిది. తరచూ మంచినీరు తాగుతుండాలి. కాటన్ దుస్తులు ధరించాలి. కొబ్బరి నీరు, మజ్జిగ తీసుకోవడం మంచిది. తప్పనిసరైన పరిస్థితుల్లో బయటకు వచ్చిన వారు టోపీలు, స్కార్ఫ్‌లు, గొడుగులు వాడడం మంచిది.

- ఎం.బి.నాథన్

భూములు, స్థలాల మార్కెట్ విలువ పెంచే నిర్ణయాన్ని విరమించుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి భూములు, స్థలాల మార్కెట్ విలువను పెంచే నిర్ణయం తీసుకోనుందని దీని వల్ల నిర్మాణ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఈనిర్ణయాన్ని వెనక్కుతీసుకోవాలని క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ జిల్లా రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శిలు డి.రాంబాబు, వి.శ్రీధర్ మాట్లాడుతూ భూములు, స్థలాల మార్కెట్ విలువ పెంపును ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే భవన నిర్మాణ రంగం ఎన్నో సమస్యలతో సతమత మవుతుందన్నారు. ఇటీవల కరోనా మహమ్మారి కారణంగా భనవ నిర్మాణ రంగంపై కుదేలైందని దీనితో ఇపుడు రేట్లు పెంచడం వలన నిర్మాణ రంగంపై అదనపు భారం పడుతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. పలువురు క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ సభ్యులు పాల్గొన్నారు.

వడగాల్పుల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - తిరువూరు : ఎండ తీవ్రంగా ఉన్నందున వడదెబ్బ తగిలినపుడ కొన్ని జాగ్రత్తలు తప్పనిస రిగా తీసుకోవాలని తిరువూరు అమ రావతి ఆసుపత్రి వైద్యులు సూచించారు. శనివారం ఆసుపత్రిలో విలేకర్లతో డాక్టర్ కావ్య మాట్లాడుతూ వేడి గాలులు అనారోగ్యానికి దారితీస్తాయని, అధిక ఉష్ణోగ్రత వేడి గాలులు వల్ల మూత్ర పిండాల వ్యాధులు వచ్చే అవ కాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతున్న వారిలో ఈ పరిస్థితి ఎక్కు వగా ఎదురవుతుందని, దీనివల్ల అనా రోగ్య సమస్యలు తలెత్తె అవకాశాలు ఉన్నాయని కావ్య అన్నారు. శరీర ఉష్ణోగ్రతలో మార్పు లు, నిర్జలీకరణం, సరైన నిద్ర లేకపోవ డం, సూర్యరశ్మికి అధికంగా బహిర్గతం కావడం వంటివి మెదడు పనితీరును ప్రభావితం చేస్తాయన్నారు. వడగాలు లు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వడదెబ్బ తలిగిన వెంటనే చికిత్స తీ సుకోవాలని లేకపోతే ప్రమాదంగా మారే అవకాశం ఉందని డాక్టర్ సాదిక్ హెచ్చరించారు.

దళిత బాలిక మృతిపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - నందిగామ : వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన దళిత బాలిక తుంగ ప్రవళిక మతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులను చట్టపరముగా కఠినంగా శిక్షించాలని న్యాయవాది అద్దంకి మణి బాబు డిమాండ్ చేశారు . పోలంపల్లి గ్రామంలో దళిత బాలిక మే 6 తేదీన సాయంత్రం ఐదు గంటల వరకు బాలిక ఇంటి వద్ద ఉందఉందని, ఆ తర్వాత కనిపించకపోవడం మరుసటి రోజు తెల్లవారుజామున బాలిక ఊరు పొలాలలో బావిలో మతి చెందటం అనేక అనుమానాలకు తావిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.